డాక్టర్స్ డే - స్పెషల్

“ ప్రతి మనిషికి జలుబు చేయడం అనేది సర్వసాధారణం. సీజనల్ కాలంలో ఇంకాస్త ఎక్కువగా ఉంటుంది. జలుబే కదా అని చాలా మంది నిర్లక్ష్యం చేస్తుంటారు. అలా నిర్లక్ష్యం చేస్తే చిన్న సమస్య కాస్త ప్రమాదకరంగా మారే అవకాశం ఉంటుంది. అంతేకాదు బయట షాపుల్లో దొరికే యాంటిబయాటిక్స్ ఇష్టంవచ్చినట్టు వాడుతుంటారు. దీనిమూలంగా శరీరంపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటుగా ఇతర సమస్యలకు దారితీస్తాయి. జలుబు లక్షణాలు సాధారణంగా 7 నుండి 10 రోజుల వరకు ఉంటాయి. లక్షణాలు సాధారణంగా ఐదు రోజులలో కాస్త తీవ్రంగా ఉంటాయి. ఇంట్లోనే చిన్న చిన్న చిట్కాలు పాటించి జలుబును నయం చేసుకోవచ్చు. అలా కాకుండా లక్షణాలు ఒక వారం తర్వాత తీవ్రమవుతుంటే లేదా పది రోజుల తర్వాత తగ్గకపోతే వెంటనే స్పెషలిస్ట్ వైద్యులను సంప్రదించాలి...” అని ప్రముఖ సీనియర్ ఈఎన్‌టి వైద్య నిపుణులు డా. బి.ఎస్ రావు ఎం.ఎస్. ఈఎన్‌టి తెలిపారు. అత్యాధునిక వైద్య సేవలతో విరాజిల్లుతూ... ఆధునిక వైద్య సేవలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు అందిస్తూ.. చెవి, ముక్కు, గొంతు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతూ దశాబ్ద కాలంగా సుదీర్ఘ అనుభవం, అత్యంత ప్రతిభ, ప్రావీణ్యంతో కొత్తగూడెం పట్టణంలోని డాక్టర్ బి.ఎస్.రావు ఈఎన్టీ హాస్పిటల్ వైద్య సేవలు అందిస్తోంది. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రముఖ సీనియర్ ఈఎన్‌టి వైద్య నిపుణులు డా. బి.ఎస్ రావు కెరటం న్యూస్‌కు ప్రత్యేకంగా ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యంగా చెవి, ముక్కు, గొంతు భాగాల్లో సర్వసాధారణంగా ఎదురయ్యే సమస్యలు, సవాళ్లు, నివారణ పద్ధతులు గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాలు ఆయన మాటల్లోనే..

కొత్తగూడెం, జూన్25(కెరటం ప్రతినిధి)



# జలుబు నిర్లక్ష్యం చేస్తే ప్రమాదమే..

## ప్రముఖ సీనియర్ ఈఎన్‌టి వైద్య నిపుణులు డా. బి.ఎస్ రావు

- సమస్య ముదిరే వరకు చూడకుడదు..
- సీజనల్ కాలంలో తగిన జాగ్రత్తలు అవసరం
- చిన్న సమస్యలకు అతిగా యాంటిబయాటిక్స్ హానికరం
- ఈఎన్‌టిలో అత్యాధునిక వైద్య సేవలకు కేరాఫ్ డా.బి.ఎస్.రావు
- అతి తక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్న ఏకైక ఆస్పత్రి
- కొత్తగూడెం గుమ్మంలో లేటెస్ట్ టెక్నాలజితో వైద్య చికిత్సలు
- దశాబ్దకాలంగా వేలాది ఆపరేషన్లు చేసిన రికార్డు
- మహానగరాలకు దీటుగా వైద్య సేవలు

**సీజనల్ కాలంలో తగిన జాగ్రత్తలు అవసరం**

ప్రస్తుతం వర్షాకాలం మొదలయ్యింది. కాబట్టి ఈ కాలంలో సర్వసాధారణంగా ఎదురయ్యే సమస్య జలుబు. దీన్నే ఎలర్జిక్ రైనైటిస్ అంటాం. జలుబు వివిధ వైరస్ల వల్ల సంభవించవచ్చు. ఎవరైనా అనారోగ్యంతో దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు, జలుబు వైరస్ పెదవులు, కళ్ళు లేదా ముక్కు ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుంది. దీని మూలంగా తలనొప్పి, గొంతు నొప్పి, ఒళ్లు నొప్పులు, ముక్కు నుంచి నీరు కారడం, నీరసం, దగ్గు, శ్వాస ఆడకపోవుట, సైనస్ నొప్పి, జ్వరం వంటి లక్షణాలు ఉంటాయి. చిన్న పిల్లల్లో వారాలపాటు నవజాత శిశువులలో జ్వరం, పెరుగుతున్న జ్వరం లేదా రెండు రోజుల కంటే ఎక్కువ కాలం ఉండే జ్వరం ఉన్న ఏ వయస్సులోనైనా పిల్లలలో వంటి తీవ్రమైన లక్షణాలు, తలనొప్పి , గొంతు నొప్పి, లేదా నిరంతర దగ్గు, శ్వాస సమస్యలు లేదా గురక, చెవి నొప్పి, విపరీతమైన వివేకం, అసాధారణమైన మగత, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు ఉంటాయి. అయితే సాధారణంగా వచ్చే జలుబు ఒక వారం రోజుల్లో తగ్గుతుంది. అయినా తగ్గకుంటే మాత్రం సరైన వైద్యున్ని సంప్రదించి ట్రీట్‌మెంట్ తీసుకోవాల్సి ఉంటుంది. అంతేకానీ జలుబు చేసిందని.. జ్వరం వచ్చిందని త్వరగా తగ్గాలన్న భావనతో ఇష్టం వచ్చినట్టుగా యాంటిబయాటిక్స్ వాడకూడదు. అతిగా వాడడం వల్ల ప్రస్తుతానికి ఉపశమనం ఇచ్చినా ఇది మనిషి ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. అందుకు సాధారణంగా మనం జలుబు తగ్గడానికి ఇంటి చిట్కాలు పాటించాలి. ఆవిరి పట్టడం, పారాసిటమాల్, సిట్రజిన్ వంటి మాత్రలు వేసుకోవాలి. జ్వరం కనుక మూడు రోజుల్లో తగ్గకుంటే సరైన వైద్యున్ని సంప్రదించాలి.

**కొత్తగూడెం గుమ్మంలో లేటెస్ట్ టెక్నాలజితో వైద్య చికిత్సలు..**

ఈఎన్‌టి విభాగంలో అత్యాధునిక ప్రమాణాలతో సాధారణ ఆపరేషన్లతో పాటు ఎండోస్కోపి, మైక్రోస్కోపి లేజర్ సేవలు అందిస్తోంది ప్రముఖ సీనియర్ ఈఎన్‌టి వైద్య నిపుణులు డా. బి.ఎస్ రావు ఈఎన్‌టి ఆస్పత్రి. అంతర్జాతీయ వసతులతో కూడిన ఆపరేషన్ థియేటర్స్.. మైక్రోస్కోపిక్ చెవి సర్జరీలో టాప్‌గా నిలవడంతో పాటు ఎండోస్కోపిక్ సైనస్ సర్జరీలు, టాన్సిల్స్ ఆపరేషన్లు, ముక్కు ఆపరేషన్లు, అలర్జీ.. ఇలా అన్ని రకాల అత్యాధునిక వైద్య సేవలతో విరాజిల్లుతూ ఏజెన్సీ ప్రాంత వాసులకు వైద్య సేవలు అందజేస్తోంది. ఆధునిక వైద్య సేవలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు అందిస్తూ.. చెవి, ముక్కు, గొంతు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతూ 10 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం, అత్యంత ప్రతిభ, ప్రావీణ్యంతో కొత్తగూడెం పట్టణంలోని డాక్టర్ బి.ఎస్.రావు ఈఎన్టీ హాస్పిటల్ ఈ ఘనత సాధించింది. చెవి, ముక్కు, గొంతు విభాగాలకు అత్యద్భుతమైన వైద్య సేవలు అందిస్తూ తనదైన శైలిలో యావత్ ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు ములుగు, మహబూబాబాద్ తదితర ప్రాంతాల్లో సైతం కీర్తి గడించిదనడంలో అతిశయోక్తి కాదు.